తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
02.12.2025
Follow :

# పొరపాట్లు తావులేకుండా నామినేషన్ ప్రక్రియ

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ బ్యూరో (జనంసాక్షి):**నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాలతో పాటు జక్రాన్పల్లి మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం మోపాల్ మండలం కులాస్ పూర్, జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీల ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైందని, మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# చికిత్స కంటే.. నివారణే మేలు

**యువత ఎట్టి పరిస్థితుల్లో ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**




జగిత్యాల బ్యూరో (జనంసాక్షి): ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి చికిత్స కంటే నివారణే మేలని తెలిపారు. దేశంలో 140 కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి దేశ వ్యాప్తంగా ఈ రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీంట్లో భాగంగానే జిల్లాలో ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరికీ ముఖ్యంగా యువత ఎట్టి పరిస్థితుల్లో ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ కుటుంబాన్ని కాపాడాలని సూచించారు.

**మిగతా 2లో..**

# బాన్సువాడలో పది పంచాయతీలు ఏకగ్రీవం

**బాన్సువాడ డిసెంబర్ 01 (జనంసాక్షి) :** బాన్సువాడ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పది గ్రామపంచాయతీలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనలతో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల



బాలరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏకైక నామినేషన్ వేయడంతో గ్రామ పంచాయతి ఎన్నికలలో వర్ని మండల పరిధిలో 8 గ్రామ పంచాయతీలు, కోటగిరి మండల పరిధిలో 2 గ్రామ పంచాయతీల అభ్యర్థుల గెలుపు ఖరారైంది

**వర్ని, కోటగిరి మండలాల్లో ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీ వివరాలు...**

రూప్లానాయక్ తండా : బలరాం , మల్లారం : లక్ష్మణ్ ముదిరాజ్,వకీల్ ఫారం : మద్దిపూడి శ్రీనివాస్,శంకోరా : హరిసింగ్,రాజ్‌పేట : కవిత,సిద్దాపూర్ : బాల్ సింగ్, చింతలపేట తండా : నెహ్రు,చెల్క తాండా : గొట్టిపాటి శ్రీనివాస్ రావు,కోటగిరి మండలం,రాంపూర్ : శాంకి బాయి,అడకాస్ పల్లి : రెడ్డి రామకృష్ణ,ఇక నియోజకవర్గంలో ఎన్నికలు జరగనున్న మిగిలిన అన్ని గ్రామ పంచాయతీ స్థానాలలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా ఎన్నికవుతారని పోచారం భాస్కర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పునాది అని అన్నారు.



# కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

## పంచాయతీ ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సుల్తానాబాద్,డిసెంబర్ 01(జనంసాక్షి) : డిసెంబర్ నెలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన నివాసంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులందరూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచినఅభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని, ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని, ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలనికాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అభ్యర్థి కోసం కట్టుదిట్టంగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల అధ్యక్షులు చిలుక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరీ మహేందర్,కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ డైరక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ పటిష్ట బందోబస్తు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాలబ్యూరో (జనంసాక్షి):రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాయికల్ మండలంలోని ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచక్కపేట గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సోమవారం సందర్శించి నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (%వీశీసవశ్రీ జశీసవ శీట జశీఅసబష్%) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్పి వెంట డీఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ , ఎస్.ఐ లు సుదీర్ రావు ,గీత సిబ్బంది, తదితరులున్నారు.





## పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

**ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శంకర్ ముదిరాజ్..**

**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు.ప్రధాన చౌరస్తాలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పాల్గొని పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న సమయంలో స్వరాష్ట్ర సహకారం కావాడానికి తాను సమిధనవుతానని,1 డిసెంబర్ 2009న కామారెడ్డి పట్టణం నడుబొడ్డున తుపాకీతో కాల్చుకుని, పుట్టకొక్కుల(పోలీసు)కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం అమరుడయ్యాడని అన్నారు.ఆయన వర్ధంతిని అధికారికంగా నిర్వహించా లని,హైదరాబాదులోని ట్యాంక్ బండ్‌పై కృష్ణయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రామగుండం ముదిరాజ్ సంఘం నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సబ్బు మల్లయ్య ముదిరాజ్, సాగంటి శంకర్ ముదిరాజ్, పిడుగు కృష్ణ ముదిరాజ్, తూడి రాజయ్య ముదిరాజ్, శీలం శ్రీనివాస్ ముదిరాజ్, బర్ల మల్లయ్య ముదిరాజ్, పిట్టల అంజయ్య ముదిరాజ్, కేశవేని బిక్షపతి ముదిరాజ్, గుర్రం సురేష్ ముదిరాజ్, చంద్రమౌళి ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, నీలం కుమార్ ముదిరాజ్, మబ్బు వంశీ ముదిరాజ్, గుర్రం ప్రణీత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, చింతల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మగౌరవంపై దాడి

పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) : నల్గొండ జిల్లా,తిప్పర్తి మండలం,ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబానికి చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై జరిగిన అవమానకరమైన సంఘటనను అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా యువజన విభాగం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సాగర్ యాదవ్,ఏఐవైఎం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ,నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెం గ్రామంలో మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై జరిగిన అవమానకర సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులైన బోళ్ళ వెంకటరెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డిలను కఠినంగా శిక్షించి,వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుండి,కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే ప్రతిదాడులకు దిగుతామని యాదవ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శులు దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రాంత యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలపడమే లక్ష్యం

**- చెమట చుక్కలకు తర్ఫీదు కార్యక్రమ ప్రారంభోత్సవంలో సీఎండీ ఎన్.బలరామ్..**

**- కష్టపడితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు క్లౌడ్ సీల్స్ సీఈవో పల్లె శ్రీనివాస్..**

**- సింగరేణిలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎండీ ఎన్.బలరామ్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ప్రాంతంలో విద్యావంతులైన యువతీయువకులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు సింగరేణి తరఫున కృషి చేస్తున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ముఖ్యంగా దేశ, విదేశాల్లో విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల సందేశాల ద్వారా ఉన్నత లక్ష్యాలను ఎంచుకునేలా ప్రేరణ నింపేందుకు వీలుగా చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.ఆదివారం కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఎ క్లబ్, రుద్రంపూర్ నందు "చెమట చుక్కలకు తర్ఫీదు"పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఈ కార్యక్రమంలో ద్వారా ప్రతిభావంతులైన యువత వద్దకు విషయ నిపుణులను తీసుకొచ్చి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులు, క్లౌడ్ సీల్స్ సంస్థ సీఈవో శ్రీనివాస్ పల్లె మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మనసత్తా చాటేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. తాను సింగరేణి విశ్రాంత కార్మికుడి బిడ్డనే అని, ఇప్పుడు లండన్‌లోనూ కార్యకలాపాలు నిర్వహించే కంపెనీని నిర్వహిస్తున్నాని తెలిపారుఈ కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ఎం.తిరుమలరావు మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిథ్య సంఘం, అధికారుల సంఘం నుంచి వాసిరెడ్డి సీతారామయ్య,త్యాగరాజన్, నర్సింహారావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు సభాధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు.జిఎంజి.వి.కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం జీవి మోహన్‌రావు, డిజిఎం ఎన్.యోహాన్, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డిజిఎం బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం.రమేష్,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో యువకుడి రక్తదానం

సుల్తానాబాద్,డిసెంబర్ 01(జనంసాక్షి) : కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుమన్ అను గర్రెపల్లి వాసి కి అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ ఫ్రెష్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ను సంప్రదించగా వెంటనే స్పందించి రక్తదాతల అనుసంధాన కర్త గాలిపెల్లి కుమార్,కు కాల్ చేసి తెలపగా సామాజిక సేవకుడు శాశ్వత రక్తదాత రామగిరి రాకేష్ కు సమాచారం తెలుపగానే రాకేష్ గంట వ్యవధిలోనే సిరిసిల్ల నుండి కరీంనగర్ కు బైక్ మీద కరీంనగర్ బ్లడ్ బ్యాంక్ కి వచ్చి 28 వ సారి రక్తం ఇవ్వడం జరిగింది.రాకేష్ అత్యవసర సమయంలో ఏ ప్లస్ రక్తం ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరం ఉంది అంటే తన స్వంత ఖర్చులు పెట్టుకొని రక్తం ఇచ్చి వస్తారు. ఇప్పటి వరకు రాకేష్, హైదరాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల,పట్టణాలలో



రక్తదానం దానం చేశారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన స్వర్గీయ రామగిరి శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు వారి కుమారుడు రామగిరి రాకేష్ కు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సుల్తానాబాద్ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్, రక్తదాతల అనుసంధాన కర్త గాలిపెల్లి కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## చికిత్స కంటే .. నివారణే మేలు

సమాజాన్ని, ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని, అదే విధంగా మీ వ్యక్తిగత ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీలో నీ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్,ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, వైద్య సిబ్బంది విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిమ అవార్డు అందుకున్న దేవ తిరుపతి



పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టీబి యూనిట్ లో సీనియర్ చికిత్స పర్యవేక్షకులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న దేవ తిరుపతి ఉత్తమ ప్రతిభకు గాను అవార్డు అందుకున్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనలో కృషి చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.వి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు దేవ తిరుపతికి అందజేశారు.ఈ సందర్భంగా పలువురు వైద్య అధికారులు మరియు సిబ్బంది దేవ తిరుపతికి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు**

పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) : డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని పరేడ్ గ్రౌండ్ నందు ఉదయం 9 గంటల నుండి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం ఆ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్‌జీ-1లో ఉత్పత్తి..ఉత్పాదకత వివరాలు వెల్లడించిన జీఎం..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం ఏరియా-1 జీఎం డి.లలిత్‌కుమార్ ఉత్పత్తి,ఉత్పాదకతకు సంబంధించిన వివరాలను సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జీఎం డి.లలిత్‌కుమార్ మాట్లాడారు.ఆర్‌జీ-1 ఏరియాలో నవంబర్ మాసంలో 396400 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 325427 టన్నులతో 82శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.ఉద్యోగులు, అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పని చేసి 82శాతం ఉత్పత్తి సాధించినందున జిఎం అభినందించారు.అదే విధంగా తేది 30.11.2025 నాటికి ఈ సంవత్సరానికి 2897700 టన్నుల ఉత్పత్తి లక్ష్యంకు గాను 2600672 టన్నులతో 90శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.తేది:02.11.2025 ఆర్.జి.1ఏరియాలో ఏరియా హాస్పిటల్, రామగుండము-1లో ఓమెగా హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ వైద్యులచే మెడికల్ క్యాంప్ నిర్వహించబడినది.హైదరాబాద్ నుండి న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాలకి సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్స్ ఆర్జీ.1ఏరియాలో పనిచేయుచున్న అధికారులు..ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, సీఆర్ఎంఎస్ కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించామన్నారు.తేది:03.11.2025 ఆర్జీ.1 జియం కార్యాలయంనందు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంప్ కొరకు 15 రోజుల శిభిరం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రామానికి సి.యం.పి.యఫ్ కమిషనర్ పచౌరి,అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ గారు ఆర్జీ.1 జియం గారు హాజరై పెన్షన్ గురించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనర్స్ ఇంతకు ముందు లైవ్ సర్టిఫికెట్‌ని ప్రతి సంవత్సరం సమర్పించాలి దీనిని మరింతగా సులభతరం చేయాలని ఉద్దేశంతోనే అటు కేంద్ర ప్రభుత్వం..రాష్ట్ర ప్రభుత్వం సియంపియఫ్ ఆర్గనైజేషన్ ఆర్జీ.1 ఏరియా ఈ రెండు సంయుక్తంగా కలిసి ఈ పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంప్‌ని పెట్టడం జరిగిందని పేర్కొన్నారు.తేది:07.11.2025 వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భముగా జియం ఆఫీస్ నందు సామూహిక వందేమాతరం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తేది:09.11.2025 సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలో పనిచేయు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల



ఆరోగ్య పరిరక్షణ కొరకు షణ్ముక శివచంద్ర' హైదరాబాద్ యోగా గురువుచే "ప్రాచీన యోగా దినచర్య" కార్యక్రమం "మిషన్ హెల్తి సింగరేణి"అనే కార్యక్రమం స్థానిక ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించడం జరిగినది. 10.11.2025 సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్ బలరామ్ రామగుండం 1 ఏరియా లోని జీడికే ఓసి.5 ఉపరితల గనిని సందర్శించారు.ఓసి-5 వ్యూ పాయింట్ వద్ద క్వారీ ఆపరేషన్ లపై అధికారులతో ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ లతో ఉత్పత్తి, ఉత్పాదకత మరియు ఓబి రిమూవల్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిడికే ఓసీ.5 ఎక్స్‌టెర్నల్ డంప్‌పైన 120 మీటర్ల ఎత్తులో సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన మొక్కలను పరిశీలించి నూతనంగా మొక్కలు నాటామని తెలిపారు.



## 3న మహాపడిపూజను జయప్రద్రం చేయండి

**సంతోషిమాత ఆలయ నిర్వహకులు గండి వసంతలక్ష్మిసదానందం**

యైటింక్లయిన్ కాలని (జనంసాక్షి): పట్టణములో ఈ నెల 3న జరిగే మహాపడిపూజను విజయవంతం చేయాలని సంతోష మాత ఆలయ నిర్మాణకర్తలు గండి వసంతలక్ష్మీసదానందంలు అయ్యప్ప స్వాములను, భక్తులను కోరారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ పడిపూజకు తిరుపతికి చెందిన చంద్రమౌళివెంకటేష్ శర్మ గురుస్వామి చేతుల మీదుగా సాయంత్రం 6గంటలకు స్థానిక 8వ కాలని మేయిన్ షాపింగ్ కాంప్లెక్స్‌నందు మహాపడిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పెద్దపల్లి, సెంటినరీ కాలనీ, మంథని, కమాన్‌పూర్, గోదావరిఖనికి చెందిన అయ్యప్ప స్వాములు హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. పూజనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అల్పహారాన్ని వితరణ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కొంద్ర స్టాలీన్‌గౌడ్, మారుపాక రాజయ్య, ఆనంతుల రాజు, కొండిల్ల రాయమల్లు, బద్రి దేవేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ప్రమాద బాధితులకు ఆర్థికి సాయం

**అందించిన ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో**

**కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయూత**



**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):**ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితు లకు సోమవారం రూపాయలు 40 వేల విలువగల వస్తువులను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ రమేష్ కుమార్ ఏజెంట్ పూటూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కొండగట్టులోని బొమ్మలు, పూజ సామాగ్రి అమ్ముకునే దుకాణాలు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం చాలా బాధాకరం. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రద ప్రమాదంలో పలు కుటుంబాలు సర్వస్వం కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ ఎండి ప్రదీప్ చౌదరి, అక్షయ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు స్పందించి ఫ్రీడమ్ ఆయిల్ తరపున కొండగట్టు ప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సూచించడంతో ఈరోజు ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఇక్కడ సంతోష్,రాజశేఖర్,రాంబాబు, రాకేష్,వామన్,సాయి తదితరులు పాల్గొన్నారు

## పటేల్స్ యూత్ అధ్యక్షునిగా శ్రీనివాస్

రుద్రంగి (జనంసాక్షి):రుద్రంగి మండల కేంద్రంలోని పటేల్స్ యూత్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పళ్ళికొండ చింటూ, క్యాషియర్ పళ్ళికొండ వినయ్, కోశాధికారులుగా కోలా నరేష్ ,ఎర్రం అరవింద్ %శ్రీఖఅబ% ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... పటేల్స్ యూత్ పటిష్టతకు కార్యవర్గం ముందుంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పటేల్స్ యూత్ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్జీ-2 డివిజన్‌లో 94% బొగ్గు ఉత్పత్తి

**యైటింక్లయిన్‌కాలనీ (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా గనులు, ప్రాజెక్టులో నవంబర్ మాసంలో 94శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం బండి వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా అధిగమించిందని తెలిపారు. కోల్ ఉత్పత్తి, ఓబీ తవ్వకం, డిస్పాచ్ రంగాలలో విశేషమైన ప్రగతి నమోదు అయిందని తెలిపారు. నెలవారీ లక్ష్యం 10,29,000 టన్నులు కాగా, 9లక్షల 69వేల 6వందల టన్నులు సాధించి 94శాతంతో నిలిచిందన్నారు. ఓబీ నెలవారీ లక్ష్యం 52లక్షల 50వేల క్యూబిక్ మీటర్లకుగాను 60వేల 37వేల



క్యూబిక్ మీటర్లు సాధించి 115శాతంతో ఉందన్నారు. దీంతో ఆర్జీ-2 ఏరియా నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. ఈ విజయానికి ఏరియా ఉద్యోగుల సమిష్టి కృషి, అంకితభావమే ముఖ్య కీలకమన్నారు. రాబోయే కాలంలో ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించేలా రక్షణ సూత్రాలను పాటిస్తూ కృషి చేయాలని అధికారులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



**సుల్తానాబాద్,డిసెంబర్ 01(జనంసాక్షి) :** సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల గోడ పోస్టర్లు సోమవారం, సుల్తానాబాద్ మున్సిపాలిటీ కార్యాల యం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను తెచ్చిందని వీటిని వెంటనే రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు, శ్రమశక్తి నీతి 2025 పేరుతోకార్మిక హక్కులను, సౌకర్యాలను కాలరాసే నూతన విధానాన్ని తీసుకొ చ్చిందని దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లో కార్మిక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ఈ నేపథ్యంలో డిసెంబర్ 7, 8, 9 మూడు రోజులపాటు మెదక్ పట్టణంలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జరుగుతున్నాయని డిసెంబర్ 7న కార్మిక ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు హేమలత జాతీయ నాయకులు బి,వి, రాఘవులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభల జయప్రదానికి అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నేడు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల యొక్క ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి కార్మిక వర్గమంతా చైతన్య యుతంగా ముందుకు రావాలని అందుకు ఈ రాష్ట్ర మహాసభల్లో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. సిఐటియు సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, మల్లేష్, సురేష్, రాజ య్య,రామ్మూర్తి, లక్ష్మణ్, నర్సింగ్, పాపయ్య,జయరాజ్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్, మధు, ఓదెలు, రాజలింగు, నాగయ్య, రాములు, రాజేశ్వరి,న్యాతరిలక్ష్మి, గంగమ్మ, లక్ష్మి, భాగ్య, లత, సంధ్య, రామ,లత,రాజమణి, సువర్ణ,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 'ఐపీఎస్' విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన పాఠశాల**
**చైర్మన్ సంజీవ్ కుమార్..ప్రిన్సిపల్ కృష్ణప్రియ**




సుల్తానాబాద్,డిసెంబర్ 01(జనంసాక్షి) : రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 17 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సి హెచ్ ఖుషి, ఎండి అష్రఫ్, బి మణికంఠ, జి సుశాంత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 1 నుండి 3 వ తేదీ వరకు ఖమ్మం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ,సతీష్,మమత,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే నివాళి

**సుల్తానాబాద్,డిసెంబర్ 01(జనంసాక్షి) :** మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గుడుగుల సతీష్ తల్లి నిన్న రాత్రి అనారోగ్యంతో, మృతి చెందగా,సోమవారం నారాయణపూర్ గ్రామంలోని,గుడుగుల సతీష్,నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట ఉప్పు రాజకుమార్,తాళ్ళపల్లి మనోజ్ గౌడ్,తిప్పారపు దయాకర్,ఆకుల రాజయ్య, మిట్ట సుధాకర్, మండల సదానందం, కుడిదెల రాజేశం,బాలసాని రమేష్ తదితరులు ఉన్నారు.





## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై....

**బిడిసెంబర్ 3న మహా ధర్నా**

**విజయవంతం చేయండి.. అబ్దుల్ రహీం.**

గంభీరావుపేట (జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరా వుపేట మండలంలో రాష్ట్ర ఆదేశాల మేరకు జర్నలిస్టు సమస్య పరిష్కారం కొరకై ఈనెల 3న జరగబోయే మహా ధర్నా విజయవంతం చేయాలని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దు ల్ రహీం పిలుపునిచ్చారు, ఆయన మాట్లాడుతూ,జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ,మన డిమాండ్లు: అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలి. ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి. అర్హులైన జర్నలిస్టులంద రికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి. వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలి. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీంతో పాటు, మాజీ అధ్యక్షులు,పాప గారి యాదగిరి గౌడ్, ఎర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరిగే రమేష్, సంయుక్త కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కోశాధికారి సిరిపురం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు, సంతోచారి, షబ్బీర్, సభ్యులు బొంగు మల్లేశం,, గుడికాడ శ్రీకాంత్, పాల్గొన్నారు

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి సన్మానం



**గంభీరావుపేట (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినగోపి సోమవారం రోజు ఘనంగా సన్మానించారు. మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులు షబ్బీర్ , సంతోష్ చారి, సభ్యులు, గుడికాడ శ్రీకాంత్, భరత్ లను సన్మానించారు కార్యక్రమాన్ని రాజా గౌడ్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. నూతన కార్యవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షునితోపాటు, జిల్లా ఇంచార్జ్, పొన్నాల తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షులు కోడే రమేష్, మాజీ అధ్యక్షులు, గంట అశోక్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మైనార్టీ జిల్లామోర్చా అధ్యక్షుడు, వాజితు హుస్సేన్, సీనియర్ నాయకులు, పత్తి స్వామి, దేవసాని కృష్ణ, సత్యనారాయణ, ఎక్కాల దేవి చంద్రం, సర్వోత్తమ్, నరేష్, దేవేందర్ యాదవ్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీ-2 సేవా సమితిలో ఫ్యాకల్టీగా పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

**యైటింక్లయిన్‌కాలనీ (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే బ్యూటిషియన్, టైలరింగ్, మగ్గం వర్క్ ఫ్యాకల్టీగా పని చేయడానికి మహిళలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏజీఎం (ప) పి. అరవింద్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికిగాను దరఖాస్తు చేసుకునే మహిళలలకు 10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, సంబంధిత రంగంలో ఒక సంవత్సరం అనుభవం ఉండాలన్నారు. అర్హత కలిగిన మహిళలలు తమ పూర్తి ధృవీకరణ పత్రాలతోపాటు దరఖాస్తులను ఈ నెల 5లోగా ఏరియా పర్సనల్ విభాగంలో సమర్పించాలన్నారు.



## రాష్ట్రేతర కార్మికులతో నాణ్యత లోపం

**- లోపభూయిష్ట పనులకు మేం బాధ్యత వహించం**
**- తక్కువ ధరలకు పనిచేస్తే నాణ్యత గ్యారెంటీ లేదు**
**- జిల్లా గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం**
**- జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి రవి**

పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) : రాష్ట్రేతర, ఇతర జిల్లాల నుంచి వస్తున్న కార్మికులు తక్కువ ధరలకు పనిచేయడం వల్ల పనుల్లో నాణ్యత లోపాలు వస్తున్నాయని శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం, జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి రవి ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంటి యజమానులు తక్కువ ధరలకు పని చేయించుకుంటే తలెత్తే నాణ్యతా లోపాలకు యూనియన్ బాధ్యత వహించదని వారు స్పష్టం చేశారు.ఈ సమస్యను నివారించడానికి,జనవరి 2026 నుంచి మార్బుల్ పనులకు కొత్త ధరలను యూనియన్ నిర్ణయిస్తుందని తెలిపారు. భవన యజమానులు పనులు ఇచ్చేటప్పుడు కార్మికుల వద్ద యూనియన్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉందో లేదో పరిశీలించాలని కోరారు. భవిష్యత్తులో కార్డు లేని కార్మికులు పూర్తి చేసిన భవనాలకు నిర్వహణ పనులు తమ యూనియన్ సభ్యులు చేయరని, చేయనివ్వరని వారు కరాఖండిగా హెచ్చరించారు.

## కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండి ప్రకాష్



**పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) :** కలెక్టరేట్ పరిపాలన అధికారిగా సోమవారం రోజున బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## అవకాశం ఇవ్వండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జంగ శిరీష రెడ్డి..**

చిగురుమామిడి డిసెంబర్1 (జనం సాక్షి):ఒక్కసారి అవకాశం ఇస్తే సుందరగిరి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా నిలుపుతానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జంగా శిరీష రమణ రెడ్డిలు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జంగా శిరీష వెంకటరమణారెడ్డి సోమవారం నామినేషన్ వేశారు.గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని,ప్రజా సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తానని చెప్పారుబిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యుడు కాశబోయిన నరసయ్య,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పత్తెం వీరస్వామి,మాజీ ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ గందే సంపత్, కక్కెర్ల ఆంజనేయులు,బద్దం మల్లారెడ్డి,తాళ్లపల్లి కిరణ్ కుమార్,మెడబోయిన శ్రీనివాస్,బొజ్జ మల్లేష్,కర్రేబత్తుల నారాయణ,గిరబోయిన పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# 4 హౌస్‌ల విభజనతో విద్యార్థులకు మేలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) :** పాఠశాలల్లోని విద్యార్థులను 4 హౌస్ లో కింద విభజించడం తో వారికి మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు.పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా గ్రంథాలయం, పురపాలక భవనం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.మున్సిపల్ ఆఫీసులో పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సంస్థల్లో పిల్లలను 4 హౌసెస్ గా విభజించామని, రెడ్ హౌస్ కు అబ్దుల్ కలాం పేరు, గ్రీన్ హౌస్ కు శకుంతల దేవి, బ్లూ హౌస్ కు సి.వి.రామన్, యేల్లో హౌస్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.పిల్లలు వ్యక్తిత్వ వికాసం పెంచేందుకు, నాయకత్వ లక్షణాలు ఇంప్రూవ్ చేసేందుకు ఈ హౌస్ ల మధ్య వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్, క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జెడ్పిహెచ్ఎస్ బాలురు పాఠశాలలో ముందుగా నాలుగు హౌస్ లను ఏర్పాటు చేసిన పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు.4 హౌస్ ల వ్యవస్థ ద్వారా పిల్లలతో మొక్కల పెంపకం వంటి సమాజ బాధ్యత సేవ కార్యక్రమాల వైపు కూడా దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారుపట్టణంలో పాత నీటి ట్యాంకరు కూలుస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని, నూతన వాటర్ టాంకర్ నిర్మించే వరకు త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను, ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 100% వసూలు చేయాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు.అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, పాత ట్యాంకర్ కూల్చివేత, నూతన ట్యాంకర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎం ఈ.ఓ. సురేందర్,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కెసిఆర్,కేటీఆర్ జీవన్ రెడ్డిని దూరం పెట్టాలి

**ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**




ఆర్మూర్(జనంసాక్షి):బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో చేసిన అవినీతి,అక్రమాలు,కబ్జాలతోనే ప్రజలే చీదరించి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే జీవన్ రెడ్డిని మూడో స్థానానికి తరిమి కొట్టారని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఆర్మూర్ నియోజకవర్గం లో ఇప్పటికీ జీవన్ రెడ్డి అనుచరులే ఇసుక,మొరం దందాను చేస్తున్నారన్నారు. గత 2019 స్థానిక ఎన్నికల్లోనే ప్రతిపక్ష నేతగా 50 స్థానాలు గెలిచానని, ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో ఇదే స్థానాలు గెలిపించుకుంటే రాజకీయ సన్యాసం చేస్తానని జీవన్ రెడ్డికి వినయ్ రెడ్డి సవాల్ విసిరారు.శ్రీ రెడ్డి పొందు,వారి కుటుంబం నా కాళ్ళు మొక్కి పైకి వచ్చారని ఎద్దేవా చేశాడు.ఏసిబి అధికారులు అవినీతి అధికారులపై దాడులు నిర్వహించడం పరిపాటిగా జరుగుతుందన్నారు. జనతా గ్యారేజీలో మొదలు బిఆర్ఎస్ అనుచర, బంధువుల గణానికి మోసగించిన డబ్బులు ఇచ్చి న్యాయం చేయాలన్నారు.తీగల నర్సారెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారిపై జీవన్ రెడ్డి అనుచరుడే బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నారని చెప్పారు.జీవన్ రెడ్డి తొత్తుల భూములలో 200 వెంచర్ లో 30 వేల గజాలు అక్రమంగా తీసుకున్నాడని ఆరోపించారు.దీనికోసం నియోజకవర్గ నిధులు 10 లక్షలు మంజూరు చేసి నిర్మాణాలు చేశారని వివరించారు. జీవన్ రెడ్డి మాల్ కొరకు వెంకటేశ్వర కాలనీలోని ఇంటిని ఏపీఎస్ఎఫ్సి వద్ద తాకట్టు పెట్టి మార్ట్ గేజ్చేసి 20 కోట్లు రుణం తీసుకున్నారన్నారు.బిఆర్ఎస్ పార్టీలో కామెడీలకే పరిమితమై,ప్రజలతో మమేకం కానీ జీవన్ రెడ్డిని జిల్లా అధ్యక్ష,నియోజకవర్గ ఇంచార్జి పదవి నుంచి తొలగించాలన్నారు.జీవన్ రెడ్డితో మోసపోయిన బాధితులు వారి సమస్యలు, కబ్జాలు తమ దృష్టికి తీసుకువస్తే సీఎంతో మాట్లాడి కటకటాల పాలు చేస్తానని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలు,ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీనని,అవాస్తవాలను,బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న,డిసీసీబీ డైరెక్టర్ వాసు,బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శెట్టిపల్లి నారాయణ,గోపి,రవికాంత్,అజ్జు,ఫహీం,మాజీ కౌన్సిలర్ కొంత మురళి,నాయకులు విజయ అగర్వాల్,శ్రావణ్,నటరాజ్ గౌడ్, కిరణ్, నవీన్, తదితరులు ఉన్నారు.

## పెద్దమ్మ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ డిఎస్పీ



**గంభీరావుపేట (జనంసాక్షి):**గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు ,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు,



## నామినేషన్ల కేంద్రాన్ని ఎస్పి

**రాయికల్ డిసెంబర్ 1 (జనంసాక్షి):**రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా... రాయికల్ మండలంలోని అల్లిపూర్, ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచ్చక్క పేట గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

## మండల ఎన్నికల పరిశీలకులతో సమావేశం

**జిల్లా వ్యయ పరిశీలకులు కే రాజకుమార్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1(జనంసాక్షి).** వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారము ఎన్నికల వ్యయ పరిశీలకులు కే.రాజ్ కుమార్ మండల ఎన్నికల పరిశీలకులతో సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో జిల్లా ట్రెజరరీ అధికారి,అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్, మండల ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వ్యతిరేకతనే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలు

బోధన్ (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తానన్న వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అందువల్ల రానున్న సంస్థాగత ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి ఆయేషా ఫాతిమా స్పష్టం చేశారు. సోమవారం బోధన నియోజకవర్గంలోని బరిలో ఉన్న సర్పంచు, వార్డు మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులతో ఆయేషా ఫాతిమా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరిని మోసం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా దాటవేయడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేయడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లోని సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు అధికార పార్టీ నాయకులకు తలొగ్గకుండా ఎన్నికలలో విజయం సాధించాలని ఆయేషా ఫాతిమా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు గిర్దవర్ గంగారెడ్డి, సంజీవ్, భవానిపేట్ శ్రీనివాస్, వనజ నాగరాజు, గంగారంతో పాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కమ్మర్పల్లి01డిసెంబరు(జనంసాక్షి)**మండల కేంద్రంలోని చింత వినీల ప్రదీప్ దంపతులు సోమవారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.బీసీలకు సముచిత స్థానం కల్పించే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బస వేణుగోపాల్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, పార్టీ నాయకులు తెడ్డు రమేష్, రాజన్న ప్రసాద్,వేములవాడ జగదీష్,సంపంగి నాగరాజు, శ్రీను, నరేందర్, శేఖర్, అజారుద్దీన్,మరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ , మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ని సోమవారం మంథని నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులను కలిసిన వారిలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ , రమణారెడ్డి పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్య..అమర్ రహే



**బాన్సువాడ డిసెంబర్ 01 (జనం సాక్షి)** :తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో అమరుడైన పోలీసు కిష్టయ్య వర్ధంతి సందర్భంగా కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుని బాన్సువాడ పట్టణంలోని కిష్టయ్య విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం పోచారం మాట్లా డుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున నడుస్తున్న సమయంలో కానిస్టేబుల్ కిష్టయ్య మరణం మరింతగా ఊపిరి పోసిందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ ముదిరాజ్ సంఘం నాయకులు,బాన్సువాడ పట్టణ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఎన్నికల గురించి శిక్షణ



**సదా శివనగర్ డిసెంబర్ 1( జనం సాక్షి)**పాఠశాల సదాశివ నగర్ నందు ప్రిసైడింగ్ ఆఫీసర్లకు గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ తాసిల్దార్ సత్యనారాయణ మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.

## మంథని తహశీల్దార్ మహమ్మద్ అరీఫుద్దీన్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నూతన తహశీల్దార్గా మహమ్మద్ అరీఫుద్దీన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి మంథనికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్గా పనిచేసి, ప్రస్తుతం మెడికల్ లీవ్లో ఉన్న గిరవేన కుమార్ స్వామి యాదవ్ను పెద్దపల్లి కలెక్టరేట్లోని 'సి' విభాగం సూపరింటెండెంట్గా ట్రాన్స్ఫర్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో ఎం,పీ, పి,హెచ్,ఎస్



సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 1 (జనం సాక్షి)ఎస్ హెచ్ వి ఆర్ 2025 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో భాగంగా మన జిల్లాలో 650 పాఠశాలలకు సర్వే నిర్వహించడం జరిగింది. ఇందులో కేటగిరి-1 అర్బన్ విభాగంలో సిరిసిల్ల లోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అత్యధిక స్కోర్ తో మొదటి స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్,ఎస్.ఓ.పి.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ



**చందుర్తి ( జనం సాక్షి ):** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యూజే ( ఐజేయు) ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 3న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో విలేకరులు మహాధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. గత బిఆరెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తుం దన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గడ్డం తిరుపతి రెడ్డి,బుర్ర గణేష్ ,పొంచెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి



మంథని, (జనంసాక్షి) : ఈత చెట్టు పైనుండి కిందపడి చెయ్యి విరిగిన తాళ్లపల్లి సంతోష్ గౌడ్ అనే గీతా కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలని మల్లెపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంథని మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు సంతోష్ గౌడ్ ఆదివారం ఈత చెట్టు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారీ పడిపోగా చెయ్యి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు సంతోష్ గౌడ్ కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఈతచెట్టు పై నుండి కింద పడి చేయి విరగడంతో పని చేయలేని పరిస్థితిలో ఉన్న సంతోష్ గౌడ్ ను ఆదుకోవాలని మల్లెపల్లి గీత కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎడపల్లి మండలంలో పోలీస్ కిష్టయ్య 15 వర్ధంతి వేడుకలు




**ఎడపల్లి, డిసెంబర్ 1 ( జనంసాక్షి ) :** మలిదశ తొలి అమరుడైన కీర్తిశేషులు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి వేడుకలను నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకం పేట పోలీస్ శిక్షణ కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళం కృష్ణ మాట్లాడుతూ, ముదిరాజులను బిసి డి నుంచి తొలగించాలని, పోలీస్ కిష్టయ్య వర్ధంతి ప్రభుత్వమే లాంచనంగా చేయాలని, జిల్లాలో మత్స్యకారులకు సభ్యత్వాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎడపల్లి ఎస్సై రమతో పాటు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నేతలు పోలీస్ కిష్టయ్య విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల ముదిరాజ్ నాయకులు నాయిని బలరాం, మండల కమిటీ అధ్యక్షులు సున్నపు ఓడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్దన్ ముదిరాజ్, నెల్లిరాజం, రాధకిషన్ గౌడ్, శేఖర్ రాజు, అబ్బన్న, కొండా అశోక్, నారాయణ, రాజ్ కుమార్, మనోజ్ కుమార్, భుపతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే నాయకులు ఎన్నుకోండి

### సిరిసిల్ల మొత్తం బిజెపి కైవసం చేసుకుంది

### జిల్లా అధ్యక్షుడు.. రెడ్డబోయిన గోపి



**గంభీరావుపేట డిసెంబర్ 01 (జనం సాక్షి)**బీస్థానిక ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ కోడె రమేష్ ఆధ్వర్యంలో పాత్రికేలా సమావేశం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినగోపి హాజరై రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోవాలని, ఎన్నికల ప్రచారంలో కనబడే వ్యక్తులను ఎన్నుకోకుండా ప్రజల కొరకే నిత్యం సేవ చేసే అభ్యర్థులను మాత్రమే ఎన్నుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయన నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సైకిల్ పంపిణీ, మండలంలో పలు అభివృద్ధి పనులు చూసి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు, అధికార పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆదాయం లేదని చెప్పిన మాటలు మీరు వినే ఉంటారని, ఇప్పుడు ముందున్న కేంద్ర ప్రభుత్వం సహాయంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు,కార్యక్రమంలోజిల్లా అధ్యక్షునితోపాటు, జిల్లా ఇంచార్జ్, పొన్నాల తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షులు కోడే రమేష్, మాజీ అధ్యక్షులు, గంట అశోక్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మైనార్టీ జిల్లామోర్చా అధ్యక్షుడు, వాజితు హుస్సేన్, సీనియర్ నాయకులు, పత్తి స్వామి, దేవసాని కృష్ణ, సత్యనారాయణ, ఎక్కాల దేవి చంద్రం, సర్వోత్తమ్, నరేష్, దేవేందర్ యాదవ్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ సబ్ డివిజన్ విద్యుత్ విభాగం కొత్త అదేగా అమరేందర్(ఏడిఇ) బాధ్యతల స్వీకారం



**మల్లాపూర్ డిసెంబర్01(జనంసాక్షి)** టీ జీ యన్ పీ డి సీ ఎల్ సంస్థ ఇటీవల ప్రకటించిన ప్రమోషన్లలో భాగంగామెట్పల్లి టౌన్-1లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఇ)గా సేవలందిస్తున్న అమరేందర్ డిసెంబర్ 1వ తేదీ నుంచి మల్లాపూర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడిఇ) అధికార బాధ్యతలు స్వీకరించారు .కొత్త పదవిలో చేరిన సందర్భంగా మల్లాపూర్ సబ్ డివిజన్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విభాగానికి చెందిన అధికారులు అమరేందర్ లను అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడిన అమరేందర్ , మల్లాపూర్ సబ్ డివిజన్ లో విద్యుత్ సేవలను మరింత బలోపేతం చేయడం, వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, నాణ్యత ప్రమాణాలతో పనిచేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సబ్ డివిజన్ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రజాభిమానాన్ని, సహచర సిబ్బంది సహకారాన్ని కొనసాగించాలని కోరుకుంటూ, కార్యాలయ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయమని పేర్కొన్నారు.అమరేందర్ కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.